క్లుప్తంగా

కడియంలో 80 శాతం పింఛన్ల పంపిణీ



వేమగిరిలో పింఛన్ల పంపిణీని పరిశీలిస్తున్న ఎంపీడీవో రాజ్‌మనోజ్

కడియం: మండలంలో బుధవారం సాయంత్రానికి 80 శాతం పింఛన్లు పంపిణీ చేశారు. ఈ నెలలో పింఛన్లు నేరుగా వారి బ్యాంక్ ఖాతాలకు జమ చేయగా బ్యాంకు ఖాతాలు అందుబాటులో లేని మండలంలో 3,358 మంది పింఛను దారులకు సచివాలయ, పంచాయతీ ఉద్యోగులు ఇంటింటికీ తీసుకెళ్లి అందించారు. మొదటి రోజు 2,687 మందికి పంపిణీ చేసినట్లు ఎంపీడీవో జి.రాజ్ మనోజ్ తెలిపారు. ఎవరికైనా బ్యాంక్ ఖాతాలకు జమ కాకపోతే వారు సమాచారం ఇవ్వాలని ఎంపీడీవో సూచించారు. ఆయన మండలంలో పలు గ్రామాలు పర్యటించి పింఛన్లు పంపిణీని పరిశీలించారు.

చందన పరామర్శ



చంద్రావతి చిత్రపటం వద్ద పుష్పాంజలి ఘటిస్తున్న చందన నాగేశ్వర్

కడియం: పార్టీ నాయకులు సాపిరెడ్డి సూరిబాబు మాతృమూర్తి చంద్రావతి మృతికి ఏపీ స్టేట్ గ్రీనింగ్, బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ చైర్మన్ చందన నాగేశ్వర్ బుధవారం సంతాపం వ్యక్తం చేశారు. కడియపుసావరంలోని వారి స్వగృహానికి వెళ్లి కుటుంబ సభ్యులను చందన పరామర్శించారు. చంద్రావతి మృతికి తన ప్రగాడ సానుభూతిని వ్యక్తం చేశారు. ముందుగా ఆమె చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు.

అవధాన కళా పరిచయం అంతర్జాల సర్టిఫికెట్ కోర్స్ ప్రారంభం



పోస్టర్‌ను విడుదల చేస్తున్న ప్రిన్సిపాల్ డాక్టర్ రామచంద్రరావు, తదితరులు

కంబాలచెరువు(రాజమహేంద్రవరం): రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో అవధాన కళాపరిచయం అంతర్జాల సర్టిఫికెట్ కోర్స్ ప్రారంభించినట్టు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రామచంద్రరావు బుధవారం తెలిపారు. లలిత కళల విభాగం, ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల, తటపర్తి గురుకులం ఆస్ట్రేలియా అవగాహన ఒప్పందంలో భాగంగా అవధాన కళా పరిచయం అనే వినూత్న అంతర్జాల సర్టిఫికెట్ కోర్స్‌ను తొలిసారి కళాశాలలో ప్రారంభించినట్టు తెలిపారు. ఈనెల 18 నుంచి డిసెంబర్ 18వ తేదీ వరకు ప్రతి శనివారం రెండు గంటల పాటు అంతర్జాల మాధ్యమంలో 30 వారాలు ఈ కోర్స్ కొనసాగుతుందన్నారు. వయసుతో నిమిత్తం లేకుండా ఏ వయసు వారైనా ఈ అవధాన సర్టిఫికెట్ కోర్స్‌కు రూ.2 వేలు ఫీజు చెల్లించి రిజిస్టర్ చేసుకోవచ్చన్నారు. ఈనెల 15వ తేదీతో దరఖాస్తు గడువు ముగుస్తుందన్నారు. ఈ కోర్స్‌కు సంబంధించి పోస్టర్‌ను కళాశాలలో ఆవిష్కరించామన్నారు.

అక్రమ మద్యంపై పటిష్టమైన చర్యలు

- 1489 కేసుల మద్యం, 27 వాహనాల స్వాధీనం
- 1494 మంది అరెస్టు
- జిల్లా మద్య నిషేధ, అబ్కారీ అధికారి శ్రీలత

రాజమహేంద్రవరం రూరల్: ఏపీ అసెంబ్లీ, పార్లమెంటు సార్వత్రిక ఎన్నికలు–2024 సందర్భంగా అక్రమ మద్యంపై మద్యనిషేధ, అబ్కారీశాఖ (ఎక్సైజ్ డిపార్టుమెంట్) పటిష్టమైనచర్యలు చేపట్టిందని జిల్లా మద్య నిషేధ, అబ్కారీ అధికారి వై.శ్రీలత బుధవారం సాయంత్రం ఓ ప్రకటనలో తెలిపారు. ఎక్సైజ్ డిపార్టుమెంట్మెంట్ సంయుక్తంగా జిల్లాలో విస్తృతంగా తనిఖీలు చేస్తుందన్నారు. అందులో భాగంగా 1489 కేసుల మద్యం, 27వాహనాలు స్వాధీనం చేసుకుని, 1494 మందిని అరెస్టు చేశామన్నారు. కలెక్టర్ ఆదేశాలు మేరకు ఎక్సైజ్‌శాఖ మద్యం రవాణా చేసే వాహనాలకు జీపీఎస్ సౌకర్యం కలిపించి, ఏపీఎస్‌బీసీఎల్ గొడౌన్‌లో, ప్రభుత్వ మద్యం దుకాణాలలో, బార్లలో సీసీ కెమేరాలు ఏర్పాటు చేసి వాటిని కలెక్టరు ఆఫీసు, విజయవాడ కమిషనర్ కార్యాలయం, విజయవాడ ఏపీఎస్‌బీసీఎల్ ఎండీ కార్యాలయం, రాష్ట్ర ఎన్నికల సంఘం ఆఫీసులో ఉన్న కమాండ్ కంట్రోల్‌రూమ్‌లకు అనుసంధానం చేశామన్నారు. ఏపీఎస్‌బీసీఎల్ డిపో జిల్లా కార్యాలయంలో ఆఫీసులో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామన్నారు. 8686363300 నంబరుకు జిల్లాలోని ఎక్కడైనా భారీగా మద్యం నిల్వలు చేసినా, బెల్టుషాపులు, ప్రభుత్వ మద్యం దుకాణాలలో టోకెన్ పద్ధతిలో మద్యం ఇచ్చినా తగిన చర్యలు తీసుకుంటామన్నారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు.

పూల వర్తకులకు అండగా ఉంటాం

- అంతర్జాతీయ స్థాయిలో అవకాశాలు కల్పించేందుకు కృషి
- పూలవర్తక సంఘం ఆత్మీయ సమావేశంలో మంత్రి వేణు



పూలవర్తకులతో ఆత్మీయ సమావేశంలో మంత్రి చెల్లుబోయిన వేణు

కడియం: జాతీయ స్థాయిలో మంచి పేరున్న కడియపులంక పూలవర్తకులకు అండగా ఉంటానని రాజమహేంద్రవరం రూరల్ వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి చెల్లుబోయిన శ్రీనివాసవేణుగోపాలకృష్ణ అన్నారు. కడియపులంకలో బుధవారం పూల వర్తక సంఘం సభ్యులతో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశానికి మంత్రి, వైఎస్సార్ సీపీ రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి చెల్లుబోయిన వేణు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కడియపులంక పూల వర్తక సంఘం అధ్యక్షుడు గంగుమళ్ల నాగేష్ ఆధ్వర్యంలో పుల్లా సత్తిబాబు, పాతంశెట్టి సత్తిరాజు, పల్లపు పీఆర్‌కే, పల్ల వెంకన్న, ఈలి దొరబాబు, మద్దిరెడ్డి వెంకన్న, కామర్తి వీర్రాజు, అంబటి వీరన్న, పాతంశెట్టి అచ్చేంద్ర, మద్దిరెడ్డి వెంకట్రావుల పర్యవేక్షణలో ఈ ఆత్మీయ సమావేశం ఏర్పాటు జరిగింది. ఈ సందర్భంగా మంత్రి వేణు పూల వర్తక సంఘం నాయకులను, సభ్యులను, నర్సరీ రైతులను కలుసుకుని వారి సాదక బాధకాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మంత్రి వేణు మాట్లాడుతూ పూల వర్తకులకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కడియం నర్సరీలకు, పువ్వులకు మార్కెట్లో మంచి గిరాకీ ఉందన్నారు. కడియం నర్సరీలు మన రాష్ట్రానికి హరిత నిధని అన్నారు. ఉద్యాన నైపుణ్యానికి పర్యాయ పదంగా ఈ ప్రాంతం పేరొందిందని, వైవిధ్యభరితమైన వృక్షజాలంతో, శక్తివంతమైన పువ్వుల నుంచి పచ్చని పండ్ల మొక్కల వరకూ కడియం నర్సరీ వృక్షశాస్త్ర ప్రపంచంలో ఒక మైలురాయన్నారు. అటువంటి నర్సరీలకు నాటి ముఖ్యమంత్రి దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రపంచ వ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు తీసుకు వచ్చారన్నారు. ఆయన బాటలోనే ఆయన తనయుడు, సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి కూడా పయనిస్తూ రైతులకు అండగా ఉన్నారన్నారు. ప్రభుత్వం తరఫున అనేక ఫల, పువ్వుల ప్రదర్శనలు నిర్వహించి కడియం నర్సరీలను విశ్వవ్యాప్తంగా గుర్తింపు తెచ్చినట్టు గుర్తు చేశారు. వైఎస్సార్ సీపీ మళ్లీ అధికారంలోకి వచ్చి జగన్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తరువాత నర్సరీ రైతులకు మరింత లబ్ధి చేకూరేలా ప్రణాళికలు రూపొందిస్తామని నర్సరీ రైతులకు అండగా నిలిచి వారి సమస్యలన్నింటిని దూరం చేస్తామన్నారు. రైతులకు కావాల్సిన అన్ని సౌకర్యాలను సబ్సిడీలతో ప్రభుత్వం నుంచి మంజూరు చేయిస్తామని హామీ ఇచ్చారు. కడియపులంక పువ్వులకు మార్కెట్లో మంచి గిరాకీ ఉందని, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఇక్కడి పువ్వులకు ప్రాధాన్యత కలిగేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఇవన్నీ జరగాలంటే జగనన్నను ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. అంతకు ముందు మంత్రి వేణును పూలవర్తకులు గజమాల, పూలకిరీటంతో సత్కరించారు. ఈ సమావేశంలో మాజీ డిప్యూటీ మేయర్ బాక్సు ప్రసాద్, తిరుమలశెట్టి శ్రీను, ఈలి గోపాలం, బీమిరెడ్డి నాగేంద్ర, దొంతంశెట్టి వీరభద్రయ్య, కొత్తపల్లి శివాజీ, ఆరేటి వెంకట్రావు, సింగంశెట్టి శ్రీను, ఆకుల వెంకన్న, తిరుమలశెట్టి వాసు, పంతం నానాజీ, ఉటూకూరి శైలజ, గట్టా కృష్ణ, మేడి త్రిమూర్తులు, మండెల బంగారయ్య తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ఓటేయండి



ప్రచారంలో మాట్లాడుతున్న ఎంపీ మార్గాని భరత్

నగరంలో 5వ వార్డులో గడప గడపకూ ఎంపీ భరత్ ప్రచారం

సీటీఆర్ఐ: రాజమహేంద్రవరం నగరాన్ని అద్భుతంగా తీర్చిదిద్దానని, ఎమ్మెల్యేగా ఆశీర్వదించి గెలిపించమని ఎంపీ, సిటీ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మార్గాని భరత్ రామ్ కోరారు. బుధవారం మిట్ట మధ్యాహ్నం మండుటెండను సైతం లెక్క చేయకుండా నగరంలోని 5వ వార్డు చెక్కల వీధిలో ఎంపీ భరత్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ఎన్నికల ప్రచారాన్ని కొనసాగించారు. ఆ వార్డు ఇన్‌చార్జి కుక్కా తాతబ్బాయి, గుడాల జాన్సన్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ ప్రచార కార్యక్రమం కొనసాగింది. వార్డులోని ప్రజలు ఎంపీ భరత్ కు అపూర్వ స్వాగతం పలికారు వార్డు యువత ఎంపీ ప్రచారంలో స్వచ్ఛందంగా పాల్గొని తమ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఎంపీ భరత్ మాట్లాడుతూ ఎంపీగా కేవలం రెండున్నర (కరోనా కారణంగా రెండున్నర) సంవత్సరాలలో చేసిన అభివృద్ధిని చూసి, నచ్చితేనే నాకు ఓటువేసి ఎమ్మెల్యేగా గెలిపించమని కోరారు. రాజమహేంద్రవరంలో లోకల్ టీడీపీ ఆదిరెడ్డి కుటుంబం ఏకంగా 16 సంవత్సరాల పాటు మేయర్‌గా, ఎమ్మెల్సీగా, ఎమ్మెల్యేగా పదవులు పొంది రాజమండ్రి నగరంలో ఒక్క అభివృద్ధి పని కూడా చేయలేదన్నారు. రాజమండ్రికి తీరని అన్యాయం చేశారని ధ్వజమెత్తారు. రాజమండ్రి టీడీపీ మాజీ ఎంపీ మురళీమోహన్ నగరాన్ని పట్టించుకోలేదు అన్నారు. సిటింగ్ ఎమ్మెల్యే ఆదిరెడ్డి భవానీ ఈ అయిదేళ్ళు పదవిని అనుభవించారే కానీ రాజమండ్రి నగరానికి కించిత్తు మేలు చేయలేదన్నారు. ఇక్కడ ఎమ్మెల్యేగా గెలిపించిన ప్రజల మంచి చెడ్డలు పట్టించుకోకుండా పిల్లల చదువు పేరుతో హైదరాబాదులో మకాం పెట్టడానికా ఆమెను మీరు ఎన్నుకున్నదని ప్రశ్నించారు.

అభ్యర్థుల సమక్షంలో ఈవీఎం ర్యాండమైజేషన్ ప్రక్రియ

రూరల్ నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జాయింట్ కలెక్టర్ తేజ్‌భరత్



సమావేశంలో మాట్లాడుతున్న జేసీ తేజ్‌భరత్

రాజమహేంద్రవరం రూరల్: సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా రాజమండ్రి రూరల్ అసెంబ్లీ సెగ్మెంట్‌కు సంబంధించిన రెండో తుది విడత ఈవీఎంల ర్యాండమైజేషన్ ప్రక్రియ అభ్యర్థుల సమక్షంలో పూర్తి చేసినట్టు రాజమహేంద్రవరం రూరల్ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి, జాయింట్ కలెక్టర్ ఎస్.తేజ్‌భరత్ తెలిపారు. గురువారం కలెక్టరేట్‌లో రాజమహేంద్రవరం రూరల్ అసెంబ్లి నియోజకవర్గ పరిధిలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్లు(ఈవీఎంలు) బ్యాలెట్, కంట్రోల్ యూనిట్లు, వీవీపాట్స్ ఓటర్ రెండో, తుది విడత ర్యాండమైజేషన్ ప్రక్రియ నియోజకవర్గాల వారీగా కలెక్టర్ మాధవీలత, ఎన్నికల సాధారణ పరిశీలకులు కే.బాల సుబ్రహ్మణ్యం, కమల్ కాంత్ సరోఫ్, రాజమహేంద్రవరం రూరల్ అసెంబ్లి నియోజకవర్గ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారి జేసీ మాట్లాడుతూ, రూరల్ అసెంబ్లీ సెగ్మెంటుకు సంబంధించి 237 పోలింగ్ కేంద్రాలకు చెందిన ఈవీఎంలు 20 శాతం అదనంగా కలిపి 285, బ్యాలెట్ యూనిట్లు, 285 కంట్రోల్ యూనిట్లు, 30 శాతం అదనంగా కలిపి 348 వీవీ ప్యాట్‌లు కేటాయించామన్నారు. ఈ కార్యక్రమంలో పోటీలో నిలిచిన అభ్యర్థులు, వారి ప్రతినిధులు, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జగన్‌తోనే పేదల భవిష్యత్తు

వీరవరం ఎన్నికల ప్రచారంలో మంత్రి వేణు



వీరవరంలో ఇంటింటా ప్రచారంచేస్తున్న మంత్రి వేణు

కడియం: సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డితోనే పేదల భవిష్యత్ మారుతుందని వైఎస్సార్ సీపీ రాజమహేంద్రవరం రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ అన్నారు. మండలంలోని వీరవరంలో బుధవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రివేణు మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ ఫ్యాన్ గుర్తు ముందు కూటమి గుర్తులన్నీ గల్లంతన్నారు. వీరవరంలో సీనియర్ నాయకులు బత్తుల రాము, దొంతంశెట్టి వీరభద్రయ్య, రేమళ్ల ప్రసాద్ ఆధ్వర్యంలో విస్తృతంగా ప్రచారం చేశారు. ఇంటింటికీ వెళ్లి సీఎం వైఎస్ జగన్ చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను మంత్రి వేణు వివరించారు. ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసి తనను ఎమ్మెల్యేగా గెలుపించాలని కోరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసి వైఎస్సార్ సీపీ అధికారంలోకి తీసుకువస్తే పథకాలన్నీ కొనసాగుతాయన్నారు. గతంలో ఎప్పుడూ జరగని విధంగా రాష్ట్రంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చామన్నారు. ప్రజల ఆశీస్సులే తమ పార్టీకి శ్రీరామరక్ష అని అన్నారు. చంద్రబాబు రైతు రుణమాఫీ చేయలేదని, డ్వాక్రా రుణాల బకాయి తీర్చ లేదని, సూపర్ సిక్స్‌ను నమ్మొద్దని ప్రజలకు పిలుపునిచ్చారు. 2014లోనూ ఇదే కూటమి ముఖ్యమైన హామీలు అంటూ ప్రజలకు అనేక వాగ్దానాలు చేసిందని, అయితే వాటిలో ఏ ఒక్కటి కూడా అమలు చేయలేదన్నారు. పేదల భవిష్యత్తు మారాలన్నా.. వలంటీర్లు మళ్లీ ఇంటికి రావాలన్నా మళ్లీ వైఎస్సార్ సీపీ అధికారంలోకి రావాలన్నారు. ఈ ఎన్నికలు కేవలం ఎమ్మెల్యేలు, ఎంపీలను ఎన్నుకునేందుకు మాత్రమే కాదు.. మీ ఇంటింటి భవిష్యత్, పథకాల కొనసాగింపును నిర్ణయించే ఎన్నికలన్నారు. తాను ఎమ్మెల్యే అయ్యాక గ్రామంలో నెలకొన్న సమస్యలకు వెంటనే పరిష్కరిస్తానన్నారు. కార్యక్రమంలో గిరిజాల బాబు, యాదల సతీష్ చంద్ర స్టాలిన్, తాడాల చక్రవర్తి, కోండపల్లి పట్టియ్య, తోకల శ్రీనువాసరావు, కొత్తపల్లి శివాజీ, సాపిరెడ్డి కామేష్, సంగీత వెంకటేశ్వరరావు, తిరుమలశెట్టి శ్రీను, వెలుగుబంటి అచ్చుతరామ్, ఈలీ గోపాలం, భీమిరెడ్డి నాగేంద్ర, కొత్తపల్లి మూర్తి, సింగంశెట్టి శ్రీను,చింతపర్తి రాంబాబు, ఉటూకూరి శైలజ, గుత్తుల రమేష్, బిల్లకుర్తి ముత్యాలరావు, చిలుకూరి రామకృష్ణ, కట్టా జమీందార్, సలాది ప్రసాద్, ఆకుల సుధాకర్, గట్టా కృష్ణ, తిరుమలశెట్టి వాసు, సర్కార్ బాషా, పంతం నానాజీ, వీరేంద్రరాజు, బోచ్చే రవి, బ్రహ్మజీ పాల్గొన్నారు.

లాభసాటి సాంకేతిక విధానాలను పెంపొందించాలి



పోస్టర్లను విడుదల చేస్తున్న ఐసీఏఆర్ పూర్వపు డైరెక్టర్, పీపీవీఎఫ్ఆర్ఏ చైర్‌పర్సన్ త్రిలోచన మహాపాత్ర, శేషుమాధవ్, అగర్వాల్,పద్మరాజు

అల్కాట్‌తోట (రాజమహేంద్రవరం రూరల్): లాభసాటి సాంకేతిక విధానాలను శాస్త్రవేత్తలు పెంపొందించి, తద్వారా రైతుల కుటుంబ ఆదాయాన్ని పెంచాలని ఐసీఏఆర్ పూర్వపు డైరెక్టర్, ప్రొటెక్షన్ ఆఫ్ ప్లాంట్ వెరైటీస్ అండ్ ఫార్మర్స్ రైట్స్ అథారిటీ చైర్‌పర్సన్ డాక్టర్ త్రిలోచన మహాపాత్ర అన్నారు. బుధవారం స్థానిక ఐసీఏఆర్– కేంద్రపొగాకు పరిశోధన సంస్థ(సీటీఆర్ఐ) 77వ వ్యవస్థాపక దినోత్సవాన్ని సంస్థ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. సీటీఆర్ఐ డైరెక్టర్ డాక్టర్ మాగంటి శేష మాధవ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న డాక్టర్ త్రిలోచన మహాపాత్ర మాట్లాడుతూ సీటీఆర్ఐ రైతులకు మరింత లాభదాయకమైన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించాలన్నారు. తద్వారా దేశానికి, రైతులకు సంపద సృష్టించాలన్నారు. పొగాకు పరిశోధనలో పని చేస్తున్న శాస్త్రవేత్తలు అవిశ్రాంత కృషితో రేపటి భారతదేశాన్ని సంపదతో నిర్మించగలమన్నారు. భారతదేశం మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించి, వివిధ పంటలు, ఉత్పత్తులలో కీలకపాత్ర పోషిస్తుందన్నారు. గత 76సంవత్సరాలగా సిటిఆర్ఐ డేటాబేస్‌ను సిద్ధం చేయాలని సంస్థ డైరెక్టర్‌ని డా.మహాపాత్ర కోరారు. సంస్థ జాతీయ వాణిజ్య వ్యవసాయ పరిశోధనాసంస్థ(ఎన్ఐఆర్‌సీఏ)గా రూపాంతరం చెందడంలో ద్వితీయశ్రేణి వ్యవసాయం, విలువ ఆధారిత ఉత్పత్తుల పరిశోధనలో ఉన్నత ప్రమాణాలను నిర్దేశించుకోవాలన్నారు. ఐసిఏఆర్ డిప్యూటీ డైరెక్టర్(ఎడ్యుకేషన్) డా.ఆర్‌సి అగర్వాల్ మాట్లాడుతూ వ్యవసాయంలో గ్రాడ్యుయేట్ కోర్సులను ఎక్కువ సంఖ్యలో మహిళలు ఎంచుకుంటున్నారని, మహిళాభివృద్ధికి ఇది నాంది అని తెలిపారు. 2030 నాటికి వ్యవసాయ విశ్వవిద్యాలయాలు స్వయం సమృద్ధిగా మారాలని, రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయాలు, ఐసిఏఆర్‌సంస్థ, ఐఐటిససంస్థలు, ఎన్ఐటిలతో కలిసి పరిశోధన ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. సీటీఆర్ఐ డైరెక్టర్ డాక్టర్ మాగంటి శేషు మాధవ్, ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ కె.పద్మరాజు, ఆచార్య ఎన్‌జీ రంగ వ్యవసాయ విశ్వవిద్యాలయ వైస్ చాన్సలర్ డాక్టర్ ఆర్.శారద జయలక్ష్మీదేవి, డాక్టర్ వైఎస్సార్ హార్టికల్చర్ యూనివర్శిటి వైస్ చాన్సలర్ డాక్టర్ టి.జానకిరామ్, ఐసీఏఆర్–ఐఐపీఓఆర్ డైరెక్టర్ డాక్టర్ కె.సురేష్ తదితరులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో పలు పోస్టర్లను ప్రముఖులు విడుదల చేశారు. ఐఎస్‌టీ కార్యదర్శి డాక్టర్ ఎల్‌కే ప్రసాద్ ఇండియన్ సొసైటీ ఆఫ్ టుబాకో సైన్స్ కార్యకలాపాలను హైలెట్ చేశారు. ఇంటియన్ సొసైటీ ఆఫ్ టుబాకో సైన్స్ ఉత్తమ పరిశోధనలు జరిపిన శాస్త్రవేత్తలకు అవార్డులను ప్రదానం చేశారు. అభ్యుదయ పొగాకు రైతు గద్దె శేషగిరిరావు మాట్లాడుతూ పొగాకు రైతుల అవసరాలను తీర్చడంలో సీటీఆర్ఐ సంస్థ తల్లి పాత్ర పోషిస్తోందని అన్నారు. అనంతరం కాతేరులోని బ్లాక్ సాయిల్ ఫారం క్షేత్ర సందర్శన ఏర్పాటు చేశారు. క్షేత్ర పర్యటన సందర్భంగా కాతేరు వ్యవసాయ క్షేత్రంలో 'పసుపు ప్రాసెసింగ్ యూనిట్'ను, సీటీఆర్ఐలోని పోస్ట్ హార్వెస్ట్ అండ్ వేల్యూ ఎడిషన్ విభాగంలోని 'ఎల్‌సీఎంఎస్'ను ఉన్నతాధికారులు ప్రారంభించారు.

ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించండి



ఎన్నికల ప్రచారంలో శ్రీనివాసులురెడ్డి, ఉమాశంకర్‌పై పూలవర్షం కురిపిస్తున్న ప్రజలు

అల్కాట్‌తోట (రాజమహేంద్రవరం రూరల్): స్థానిక 16వ డివిజన్‌లో బాలాజీపేట, ఆదర్శ నగర్ ప్రాంతాల్లో వైఎస్సార్ సీపీ సీనియర్ నేత గొందేశి శ్రీనివాసులురెడ్డి, మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ తనయుడు ఉమాశంకర్ మంగళవారం రాత్రి విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి రాబోవు ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసిమంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణను ఎమ్మెల్యేగాను, డాక్టర్ గూడూరి శ్రీనివాస్‌ను ఎంపీగాను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. సీఎం జగన్ పాలనలో అన్ని వర్గాలకు మేలు జరిగిందన్నారు. రాబోవు ఎన్నికల్లో మరోసారి సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా గెలిపించాలని గొందేశి శ్రీనివాసులరెడ్డి, ఉమాశంకర్ కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీనాయకులు ముద్దాల అను, సూరంపూడి ప్రకాష్, రెడ్డిప్రసాద్, రీసుగోపీ, సీతారామ్, యర్రంశెట్టి సునీల్, రాజేష్, చరణ్, కైఫ్, నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

'ఎన్నికల భారతం' గ్రంథావిష్కరణ

ప్రకాశం నగర్ : జిల్లా అభ్యుదయ రచయితల సంఘం (అరసం) ఆధ్వర్యంలో బుధవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ×ఎన్నికల భారతం్ఞ కవితా సంకలనం గ్రంథావిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి న్యాయవాది ముప్పాళ్ల సుబ్బారావు ముఖ్య అతిథిగా పాల్గొని ×ఎన్నికల భారతం్ఞ గ్రంథావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకప్పుడు రాజకీయాల్లో వావిలాల గోపాలకృష్ణయ్య వంటి మహానుభావులు స్వతంత్రులుగా పోటీ చేసి నెగ్గారని, నేడు ఎన్నికలు భ్రష్టుపట్టుకుపోయ్యాయని విమర్శించారు. దీన్ని మేధావులు, విద్యార్థులు, మధ్యతరగతి ప్రజలు అడ్డుకొని రాజకీయాల్లో మార్పు తీసుకురావాలని పిలుపునిచ్చారు. సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు డాక్టర్ కర్రి రామారెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటంలో అభ్యుదయ రచయితల సంఘం (అరసం) సాహిత్యం ద్వారా ప్రజలను చైతన్యపరచడంలో కీలక భూమిక పోషించిందన్నారు. సమాజ మార్పుకు సాహిత్యం దోహదపడుతుందని, అందుకు అరసం విశేషంగా కృషి చేస్తుందన్నారు. సంఘం జిల్లా అధ్యక్షులు పడాల వీరభద్రరావు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ అభ్యుదయ రచయితల సంఘం (అరసం) సమాజంలో చైతన్యం తీసుకువచ్చి, సమాజ అభివృద్ధికి దోహదపడే గ్రంథాలను ప్రచురిస్తుందని, సాహితీవేత్తలు అరసంలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బి.రమాదేవి ,లోలభట్టు శ్రీనివాసరాజు, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కే పార్థసారథి, తరపట్ల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్‌కు అంతరాయం

ప్రకాశం నగర్: మరమ్మతుల కారణంగా 11కేవీ సెయింట్ ఫీడర్ పరిధిలో గురువారం ఉదయం పది గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడనుందని ఏపీఈపీడీసీఎల్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ నక్కపల్లి శామ్యూల్ బుధవారం సాయంత్రం ఒక ప్రకటనలో తెలిపారు. సుబ్బారావు పేట, ఉమెన్స్ కాలేజ్ రోడ్డు, విజయదుర్గ కాలేజ్, ఎస్‌కేవీటీ రోడ్డు, రచ్చబండ, షాదీ ఖానా ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్టు తెలిపారు.

సెబ్ విస్తృత దాడులు

రాజమహేంద్రవరం రూరల్: జిల్లా స్పెషల్ ఎన్ఫోర్స్‌మెంట్ బ్యూరో అధికారి పిట్టా సోమశేఖర్ ఆదేశాల మేరకు గత మూడు రోజులుగా సెబ్ నార్త్‌స్టేషన్ పరిధిలో విస్తృతంగా దాడులు నిర్వహించి ఐదుగురిని అరెస్టు చేసి, వారి నుంచి 650 ఎంఎల్ 45 బీరుబాటిల్స్‌ను, 180ఎంఎల్ 24మద్యం సీసాలను, 30లీటర్ల సారాను స్వాధీనంచేసుకున్నట్టు ఇన్‌స్పెక్టర్ డా.ఎన్.నెక్సన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మేదరపేటకు చెందిన అనసూరి ధనలక్ష్మి(ధన)ను అరెస్టు చేసి 30లీటర్ల సారాను, మెరకవీధికి చెందిన కుడిపూడి సూర్యకాంతంను అరెస్టు చేసిన తొమ్మిది బీర్లు, ఎనిమిది మద్యం సీసాలు, తాడితోటలో కాకరపర్తి కుమార్‌ను అరెస్టు చేసి 13బీర్లు, ఆరుమద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నామన్నారు. కొత్తపేటలో కంది వెంకన్నను అరెస్టు చేసి 11బీర్లు, ఐదు మద్యంసీసాలను, తాడితోటలో ముత్యాల సత్తిబాబును అరెస్టు చేసి 12బీర్లు, ఐదు మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈదాడులలో రాజమహేంద్రవరం సెబ్ నార్త్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్ డాక్టర్ ఎన్.నిక్సన్, ఎస్సై ఎంఎస్ఎన్ శాస్త్రి, సిబ్బంది పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీతోనే మైనార్టీల సంక్షేమం

రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ నిజాం

ప్రకాశం నగర్ : ఎన్నికలలో ముస్లిం, మైనార్టీల సంక్షేమం కోరే వైఎస్సార్ సీపీకి ఓటు వేసి జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వాన్ని గెలిపించుకోవాలని రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ నిజాం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ఎన్నికలు వచ్చిన ప్రతిసారి ముస్లిం మైనార్టీల ఓట్ల కోసం అనాథలను దత్తత తీసుకున్నట్టు కాసేపు దత్తత తీసుకుని, ముస్లిం మైనార్టీలపై ఎక్కడలేని ప్రేమ చూపించి ఎన్నికలు అయిపోయిన తర్వాత మళ్లీ అనాథాలను చేస్తున్నారని మండిపడ్డారు. ఈసారి ఎన్నికలు చాలా కీలకమైనవని, ముస్లిం మైనార్టీల అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని, అన్ని విధాలుగా ఆలోచించి మంచి చేసే పార్టీలకు ఓటు వేయాలని కోరారు.

కార్మిక పక్షపాతి సీఎం జగన్

- ఎంపీ అభ్యర్థి డాక్టర్ గూడూరి శ్రీనివాస్
- గూడూరిని కలిసిన కార్మిక సంఘాల నాయకులు
- ఘనంగా మే డే వేడుకలు



కడియంలో తాపీ పనివారల సంఘం ఆధ్వర్యంలో జరిగిన మేడే వేడుకలు



ఎంపీ అభ్యర్థి డాక్టర్ గూడూరి శ్రీనివాస్‌కి మద్దతు తెలుపుతున్న పలు సంఘాల నాయకులు

సీటీఆర్ఐ: మే డే సందర్భంగా పలు కార్మిక సంఘాల నాయకులు రాజమహేంద్రవరం ఎంపీ అభ్యర్థి డాక్టర్ గూడూరి శ్రీనివాస్‌ను మర్యాదపూర్వక కలిసి మేడే శుభాకాంక్షలు తెలిపారు. సందర్భంగా డాక్టర్ గూడూరి శ్రీనివాస్ కార్మిక సంఘాల నాయకులతో మాట్లాడుతూ కార్మిక పక్షపాతి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అని అన్నారు. రాష్ట్రంలో ఆటో డ్రైవర్లకు, కార్మికులకు, రైతులకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని గుర్తు చేశారు. వచ్చే ఎన్నికల్లో మరోసారి వైఎస్సార్ సీపీ గెలిపించి జగనన్నకు పట్టం కట్టాలని సూచించారు. ఈ సందర్భంగా గూడూరికి పలు సంఘాల నాయకులు, మద్దతు ప్రకటించారు. బుధవారం రాజమండ్రి తిలక్ రోడ్‌లోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో ఆయనను కలిసి మద్దతు ప్రకటించారు. తామంతా వెంట ఉంటామని, ఎన్నికలలో అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు తమ వంతు కృషి చేస్తామని గూడూరికి హామీ ఇచ్చారు.

కడియం: మండలంలోని పలు ప్రాంతాల్లో మే డే వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక విఘ్నేశ్వర తాపీపనివారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జెండా ఎగురవేశారు. మేడే ప్రాముఖ్యతను వివరించారు. వేమగిరి, కడియం, జేగురుపాడు, మాధవరాయుడుపాలెం తదితర గ్రామాల పరిధిలోని పలు పరిశ్రమల్లో ఆయా కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జెండా ఎగురవేశారు. కార్మిక సంఘాల నాయకులు, పెద్ద ఎత్తున కార్మికులు పాల్గొన్నారు.

కడియం: వేమగిరిలోని వైఎస్ఆర్ సీపీ ట్రేడ్ యూనియన్ నాయకులు డి.ఈశ్వర్ ఆధ్వర్యంలో కార్మిక దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వైఎస్సార్ సీపీ ట్రేడ్ యూనియన్ తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ స్టేట్ కాపు కార్పొరేషన్ డైరెక్టర్ ముద్దాల అను వచ్చి, మేడేను వివరించారు. అనంతరం కేక్ కట్ చేశారు. కార్మిక నేతలు చెల్లుబోయిన వాసు, సోమరాజు, నాగేశ్వర్, జీఎస్‌వి ప్రసాద్, సాదా వెంగళరావు, సిహెచ్ దాస్, పి.మోహన్ దుర్గారావు పాల్గొన్నారు.

ప్రకాశం నగర్ : మేడే స్ఫూర్తితో నరేంద్రమోదీ ప్రభుత్వాన్ని గద్దె దింపి దేశాన్ని రక్షించుకోవాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ పిలుపునిచ్చారు. బుధవారం మేడే దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక సీపీఐ, రాజమండ్రి జట్టు లేబర్ యూనియన్ ఏఐటీయూసీ నాయకులు కార్మికులతో భారీ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం జరిగిన సభకు జట్టు లేబర్ యూనియన్ అధ్యక్షుడు కొండ్రపు రాంబాబు అధ్యక్షత వహించగా, కె.రామకృష్ణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సభలో కార్మికులు త్యాగాలను వివరించారు. సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు అక్కినేని వనజ, సీపీఐ జిల్లా కార్యదర్శిమధు, సీపీఐ నగర కార్యదర్శి వి కొండలరావు , జట్ల సంఘము కార్యదార్శి సప్ప రమణ తదితరులు పాల్గొన్నారు.

ప్రకాశం నగర్: ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా సీఐటీయూ ఆధ్వర్యంలో స్థానిక శ్యామల సెంటర్‌లో అరుణ పతాకాన్ని పార్టీ సీనియర్ నాయకుడు టీఎస్ ప్రకాష్ ఆవిష్కరించారు. అనంతరం శ్యామల సెంటర్ మెయిన్ రోడ్డు మీదగా కోట గుమ్మం వరకు ప్రదర్శన నిర్వహించారు. ఆంధ్ర పేపర్ లిమిటెడ్ వద్ద సీఐటీయూ పతాకాన్ని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు, పేపర్ మిల్ యూనియన్ గౌరవాధ్యక్షుడు టి.అరుణ్ ఎగరవేశారు. పోలిన వెంకటేశ్వరరావు, ఎస్ ఎస్ మూర్తి,వి రామచంద్రరావు, బి.రాజులోవ, తదితరులు పాల్గొన్నారు.